

నేడు భూ హక్కుపత్రాలు పంపిణి

చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు నిర్వహించిన వైయస్సార్ జగనన్న భూ రక్ష భూ హక్కు పథకానికి సంబంధించి హక్కుపత్రాల పంపిణి కార్యక్రమం చిత్తూరు జిల్లాకు సంబంధించి 25 వ తేదీన జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 733 గ్రామాలకు సంబంధించి డ్రోన్ సర్వే పూర్తి అయిందని, 134 గ్రామాలకు సంబంధించి హక్కు పత్రాలు సిద్ధం అయ్యాయని, ఈ హక్కు పత్రాల పంపిణీ జిల్లాలో 15 రోజులు పాటు పంపిణీ చేయనున్నారని మొదటి విడతగా పంపిణీ చేయనున్న పత్రాలను ఆయా గ్రామాల్లోనే పొందే విధంగా రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు అన్ని ఏర్పాట్లు చేయనున్నారని తెలిపారు. అంబేద్కర్ భవనంలో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ మైనింగ్ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక యువజనుల క్రీడల శాఖామాత్యులు ఆర్కే రోజా పాల్గొననున్నారు.

వైద్యరంగంలో నూతన ఒరవడి

క్షేత్రస్థాయికే వైద్యబృందాలు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

పల్లె ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగమే 'ప్రజల వద్దకే వైద్యం'. జిల్లాలో విజయవంతంగా జరిగి రాష్ట్రంలోనే మూడోస్థానంలో నిలిచింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు 67రకాల మందులను అందుబాటులోకి తీసుకొచ్చారు. మరింత మెరుగైన సేవలను అందించేందుకు, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వారున్న చోటికి వైద్యులు వెళ్లి వైద్యసహాయం, పరీక్షలు, మందులు అందించే ప్రక్రియ గత నెలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. సకాలంలో స్పందించి తగిన వైద్యం అందిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందనీ భావించిన ప్రభుత్వం ఎంతో మంది ఆస్పత్రికి రాని పరిస్థితి వుందని ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రములోని వైద్యులు భారీగా స్పందించడంతో క్షేత్ర స్థాయిలకి వైద్యబందాలు వెళుతున్నాయి. ఈ బందాలు వ్యాధి నిర్ధారణ తో పాటు 14 రకాల పరీక్షలు ,వైద్యం ,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు పరీక్షలు మందులు ఇవ్వడం జరిగింది .అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేసుకొన్న వారి ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ తీసుకోవడం ఈ వైద్య బందాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో సర్వే తో పాటు ఓ పి సేవలను అందించేందుకు నడుం బిగించారు. గ్రామాలలో వ్యాధి నిర్ధారణ చేసి వ్యాధి గ్రస్తులకు కావాల్సిన పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఒక ఏడాది పాటు చేయాలని భావించిన ఈ కార్యక్రమం ప్రయోగాత్మకంగా జిల్లాలో గత నెల లో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది కలసి ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తుల లేదా సీజనల్ వ్యాధులకు సంబంధించిన వారి ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు వెళ్లారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పర్యవేక్షణలో వెళ్లిన ఈ బందాలు నెలరోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందరికీ ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున స్పందన వచ్చింది. అదేవిధంగా ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యాధిగ్రస్తులు ఏ ఏ వ్యాధికి లోనై ఇబ్బంది పడుతున్నారనే సమాచారం ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయడం జరిగింది. మొబైల్ మెడికల్ యాప్ లో ఈ డేటాను లోడ్ చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలోకి వెళ్ళిన వైద్య బందానికి గ్రామీణ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నవారు డాక్టర్ల వద్దకు వచ్చి తమ సమస్యలను చెప్పుకొని ట్రీట్మెంట్ పొందడం జరిగింది. పరీక్షలు నిర్వహించాల్సి ఉంటే అక్కడే పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసి అందుకు తగిన మాత్రలను డాక్టర్లు ఇవ్వడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ షుగర్ లాంటి వ్యాధులకు కార్డియాక్ వ్యాధిగ్రస్తులకు కూడా వైద్య సహాయం మందులు ఇవ్వడం జరిగింది. బీపీ షుగర్ పరీక్షలు ఇలాంటివి కాలేయము లాంటి ఇతర సంబంధిత పరీక్షలను నిర్వహించి ప్రతి 15 రోజులకు ఒకసారి మీ ముందుకు వస్తాము అని ఒక ధైర్యం వ్యాధిగ్రస్తులకు ఇస్తున్నారు. గ్రామీణ స్థాయికి దాటి ఇబ్బందులు ఉన్నవారు ఇతర ప్రాంతాలలోని పై స్థాయి ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇంకా ఏవేవి లభిస్తున్నాయి అనేది క్షేత్రస్థాయిలో వివరిస్తున్నారు. 104 వాహనం ద్వారా మందులు పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయిలో 3వ స్థానంలో చిత్తూరు జిల్లా నిలిచింది.

జిల్లాలో మొత్తం నెల రోజులకు గాను 24 రోజులు కార్యక్రమాలు నిర్వహించగా 25,553 మందికి ఓపి ద్వారా సేవలను అందించారు. ఇందులో 14,829 మంది మహిళలు కాగా 10,724 మంది పురుషులు. మొత్తం 12,749 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 257 మంది గర్భిణీ స్త్రీలు,88 మంది బాలింతలను పరీక్షించగా పరీక్ష లలో 117 మంది జ్వరం వ్యాధి నిర్ధారణ చేయడం జరిగింది. 1,371 మంది పిల్లలను పరీక్షించారు.7044 మంది బి పి వ్యాధి గ్రస్తులను, 7, 715 మంది షుగర్ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని పరీక్షించి, పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. దీంతోపాటు ఇతర వ్యాధులు ఉన్న మరో 5, 561 మందికి చికిత్సలు అందించారు. దీర్ఘకాలిక రోగులు బయట ప్రాంతాలకు రాలేని వారికి కూడా వైద్య సహాయం అందించడంతోపాటు మందులు అందజేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌లో జిల్లా మూడో స్థానం



జిల్లావ్యాప్తంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలతో నెలరోజులపాటు నిర్విఘ్నంగా జరిగింది. రాష్ట్రస్థాయిలో జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. జిల్లాలోని అత్యంత ప్రతిభను చూపిన ఐదుగురు డాక్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అభినందించాం. క్షేత్రస్థాయిలో డాక్టర్లు వెళ్లడం ఒక నూతన ఒరవడి కాగా వారు వెల్లడిస్తున్న అభిప్రాయాలు ప్రజలు ఆహ్వానిస్తున్న తీరు సంతోషంగా ఉందని అంటున్నారు.

డాక్టర్ శ్రీహరి, జిల్లా వైద్యశాఖ అధికారి

'ఆశా'లను వేధిస్తే ఊరుకోం...!

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి



ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

రూ. 10వేల వేతనం పెంచారనే సాకుతో ఆశావర్కర్లను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, రాజకీయ నాయకులు మొదలు అధికారుల వరకు ప్రతి ఒక్కరూ వారిని వేదిస్తున్నారని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో ఆశా వర్కర్ల జిల్లా ఐదో మహాసభ జరిగింది. దీనికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు 24 గంటలూ పనిలో ఉంటున్నారని, అయితే ఎనిమిది గంటలు పని చేసే వారికి పెట్టిన నిబంధనల్లో భాగంగా వీరికీ ఫేస్‌రీడింగ్ హాజరు పెట్టాలని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలా చేయాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండు చేశారు. ఇవేవీ చేయకుండా హాజరు వేయాలంటే రాష్ట్ర వ్యాపిత ఉద్యమం నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. కనీసం పండుగల్లో కూడా ఆశ వర్కర్లకు సెలవులు ఇవ్వడం లేదని, అందరూ ఆనందంగా ఉంటే వీరు మాత్రం చాకిరీ చేయాలని ప్రభుత్వం చెబుతోందని, ఇది ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. గర్భవతులు, బాలింతల బాగోగులు చూసే ఆశా వర్కర్లు ప్రసవిస్తే వారంరోజులకు మించి సెలవులు ఇవ్వడం లేదని, ఆరోగ్యం బాగోలేకపోయినా డ్యూటీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, వారికి మెటర్నటీ సెలవులు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఆసుపత్రుల్లో వీరికి గౌరవం లేకుండా పోయిందని, బాత్‌రూమ్‌లు కడిగేందుకు, పిచ్చిమొక్కలు పీకే పనిని పురమాయిస్తున్నారని వాపోయారు. డాక్టర్లు వీరిని అంటరాని వారిలాగా చూస్తున్నాని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆశ వర్కర్లకు రిటైర్‌మెంట్లు నిర్వహిస్తున్నారని, ఒక్క రూపాయీ లేకుండా చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లయూనియన్ నాయకులు గంగ, పద్మ, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు గంగరాజు, పి. చైతన్య, సురేంద్రన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షకీల, యానిమేటర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం : ఎస్‌పి



చిత్తూరుఅర్బన్: ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణా నేరస్తులపై ఉక్కుపాదం మోపి పీడి యాక్టులు ప్రయోగించాలని నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు నెల వారీ నేర సమీక్షా కార్యక్రమమును చిత్తూరు జిల్లా ఎస్పీ.రిశాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రతి సోమవారం నిర్వహింపబడు ఈ కార్యక్రమం లో ప్రజల నుంచి తీసుకున్న ఫిర్యాదులు, విన్నపాలను నిర్దేశించిన కాల వ్యవధిలో పరిష్కరించాలని, ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా, మర్యాదగా మసలు కోవాలని, మన ప్రవర్తన ఆదర్శనీయంగా వుండాలని, స్టేషన్ పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని ఆదేశించినారు.కేసులను త్వరిత గతిలో నేర పరిశోధన చేసి పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల్లో పురోగతిపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో సంచలనం సష్టిస్తున్న ఆన్‌లైన్ ఆగడాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలు వాటి ఊబిలో పడకుండ లోన్ యాప్ గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుండి మద్యం రవాణాపై ప్రతేక బందాలతో నిఘా పెట్టామని, జిల్లాలోని నాటుసారా తయారీ స్థావరాలపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, పోలీసు బందాలతో మెరుపు దాడులు చేసి మూలాలతో పెకిలించే ప్రయత్నం చేయాలని, నిఘా, సమాచార వ్యవస్థ ను పటిష్ట పరిచి, వాహనాల తనిఖీలు ఉదతం చేయాలని, జిల్లాలో ఎక్కువ ఎర్రచందనం, మద్యం, ఇసుక అక్రమ రవాణా కేసులున్న వారిపై పీడీ యాక్టు ప్రయోగించాలని ఆదేశించారు.

ఏనుగుల దాడిలో పంటలు ధ్వంసం



ప్రజాశక్తి -పలమనేరు

పలమనేరు ఏనుగుల గుంపు దాడులు ప్రతినిత్యం పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను నట్టేటముంచుతున్నాయి. ఆరుగాలం కష్టపడి చేతికి అందిన సమయంలో ఈ ఏనుగుల దాడులు రైతులకు కంటికి కునుకులేకుండా చేస్తున్నాయి. పంటపొలాలనుండి దారి మళ్ళించేందుకు అటవిశాఖ ట్రాకర్లు, రైతులు రాత్రి సమయంలో ప్రయత్నిస్తున్నా ట్రాకర్లను, రైతులను ఏనుగుల గుంపు ముప్పతిప్పలు పెట్టిస్తున్నాయి.

పలమనేరు రూరల్ మండలంలోని మొసలిమడుగు నుంచి ఇంద్రానగర్, చిన్నకుంట, పెంగరగుంట, వడ్డూరు, బేరుపల్లి, అగ్రహారంస, గోబ్బిళకోటూరు గ్రామాలవరకు కోతదశలో ఉన్న వరి తదితర పంటలను ధ్వంసం చేయడమేకాకుండా వాటిని తరిమేందుకు ప్రయత్నిస్తున్న రైతులను ట్రాకర్లపై తిరబడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు ఈ సమీప ప్రాంతాల్లో ప్రతినిత్యం జరుగుతూనే ఉన్నాయి. రైతులు అష్టకష్టాలు పడి లక్షలాది రూపాయలు అప్పుచేసి పెట్టుబడులు పెట్టి వేసుకున్న పలురకాల పంటలపై ప్రతినిత్యం దాడులవలన వేసిన పంటలు చేతికందక అప్పులపాలవుతున్నారు. రైతులపట్ల ప్రజాప్రతినిధులు కానీ, సంబంధిత అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ వార్తా పత్రికలలో ప్రచురిస్తున్నా ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సోలార్ ఫెన్సింగ్ పనులను యుద్ధ ప్రాదిపదికన పూర్తి చేసి ఏనుగుల బారి నుండి పంట పొలాలను కాపాడాలని కోరుతున్నారు.

96 చోట్ల 'స్వామిత్ర'పనులు

చిత్తూరుఅర్బన్: జిల్లాలో 96 గ్రామాలకు సంబంధించి స్వామిత్ర పనులు జరుగుతున్నాయని, రెండు గ్రామాలకు సంబంధించి 13న నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో రీసర్వే పనులు మిగతా గ్రామాలలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. గురువారం పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం పంచాయతీరాజ్ విభాగాలపై నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,928 మంది క్లాప్ మిత్రాలు స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో పాల్గొంటున్నారని మొత్తం 697 గ్రామ పంచాయతీలు ఉండగా 584 గ్రామాలకు సంబంధించి బందావనాలు ఉన్నాయని, మరో 113 గ్రామాలకు సంబంధించి నిర్మాణాలు జరగాల్సి ఉండగా 98 మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 24 వివిధ స్థాయిలలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర రెడ్డి, డిఆర్డిఏ పిడి తులసి, డ్వామా పిడి చంద్రశేఖర్, డిపిఓ లక్ష్మి, ఎస్ ఇ ఆర్ డబ్ల్యు ఎస్ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సూచన మేరకు యాంటీబయోటిక్స్



చిత్తూరుఅర్బన్: అర్హత కలిగిన డాక్టర్ల సూచనల మేరకే యాంటీబయోటిక్స్ వాడాలని వారు ఇచ్చిన కాలంలోనే వాడి ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలంటూ జిల్లా సర్వ లైన్స్ అధికారి డాక్టర్ సుదర్శన్ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యాంటీబయోటిక్స్ మీద అవగాహన ర్యాలీని చిత్తూరు నగరంలో గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈనెల 18 నుంచి 24 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, యాంటీబయోటిక్స్ అధికంగా వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరం అని స్థానిక డాక్టర్లు సూచనల మేరకు అధికంగా కానీ, సొంత వైద్యంతో గాని ఎక్కువగా అర్హత గల డాక్టర్ల అనుమతి లేకుండా వాడితే ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంటుంది. దీని ద్వారా అవసరమైనప్పుడు శరీరం యాంటీబయోటిక్స్ కి సహకరించకపోతే చాలా ఇబ్బందులు వస్తాయని వివరించారు. దుకాణదారులు కూడా అర్హత గల డాక్టర్లు ఇచ్చే ప్రిస్క్రిప్షన్ మేరకు యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిడమాలజీస్ట్ వాణితో పాటు పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లు చెత్త రహితంగా ఉండాలి : కమిషనర్



చిత్తూరుఅర్బన్: నగరంలోని ప్రధాన రోడ్లు, వీధులు చెత్త రహితంగా కనిపించాలని, పారిశుద్య నిర్వహణ ప్రత్యేకంగా ఉండాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగర కమిషనర్ గురువారం ఉదయం నగరంలోని 19, 24, 25 వార్డు పరిధిలో పారిశుద్య కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత కలెక్టరేట్, సీకే రెడ్డి రోడ్డు, అంబేద్కర్ నగర్, శంకరాయగుంట ప్రాంతాల్లో పనులను పరిశీలించారు. వీధులు, రోడ్లపై ఎక్కడా చెత్త ఉండరాదని, దుకాణల వద్ద కచ్చితంగా మూత ఉంచిన చెత్త డబ్బాలను ఏర్పాటు చేయించాలన్నారు. చెత్త డబ్బాలను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ వందశాతం జరగాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించి, వాటిని వినియోగించకుండా చూడాలన్నారు. గహాల్లో హెూం కంపోస్టింగ్ విధానాన్ని పెంచాలని, ప్రతిరోజు మధ్యాహ్నం తర్వాత మురుగునీటి కాలువలు శుభ్రం చేయించాలన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు దుకాణదారులతో మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకానాథం, పారిశుద్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాకు భారత రిజర్వ్ దళం

చిత్తూరు అర్బన్: భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ప్రకతి వైపరీత్యాలు ఇతర దేశాల నుంచి వచ్చే ముప్పు ఉగ్రవాదులు వంటి కార్యక్రమాలను అణచి వేసేందుకు రాష్ట్రానికి నాలుగు రిజర్వు దళాలను మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా కేంద్రానికి ఒక రిజర్వ్ దళం మంజూరు చేశారు. ఈ రిజర్వ్ దళానికి సంబంధించి 40 ఎకరాల స్థలం అవసరం అవుతుందని జిల్లా కేంద్రానికి సమీపంలో స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కేటాయించిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పీ జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, కలెక్టర్ ట్రైనింగ్ మేఘస్వరూప్ లకు కొన్ని ప్రతిపాదిత స్థలాలను ఎఎస్పీ చూపించారు. త్వరలోనే స్థలానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నారు.

చంద్రబాబుకు బంట్రోతు పవన్ కళ్యాణ్ :పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -పుంగనూరు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు బంట్రోతుగా పనిచేస్తున్నారు కానీ అధికారంలోకి రావడానికి కృషి చేయడం లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 216వ జయంతిని పురస్కరించుకుని కాంస్య విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తరహాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పోరాటం చేశారన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప యోధుడి విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషం అన్నారు. . దాదాపు మూడు ఎలక్షన్లలో తమకు ప్రజలు అండగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుఎన్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ చరణ్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ భాష, రాష్ట్ర సాంస్కృతికళాభాగం ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, మూడ ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి జ్ఞాన ప్రసూన చంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ అర్జీలపై స్పందించండి : సి.ఎస్. సమీర్ శర్మ

చిత్తూరుఅర్బన్: గడప గడపకు మన ప్రభుత్వం లో వచ్చిన అర్జీలు ఆధారంగా మంజూరైన పనులు సత్వరమే ప్రారంభించాలని, హౌసింగ్ లే-అవుట్ లలో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని, నూతనంగా మంజూరు అయిన గహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో అన్నారు. గురువారం ఉదయం అమరావతి నుండి ముఖ్య కార్యదర్శి స్పెషల్ సి.ఎస్. అజయ్ జైన్ లతో కలిసి అన్నిజిల్లాల కలెక్టర్లతో, జాయింట్ కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.హరీనారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లు హాజరు అయ్యారు.

కలెక్టర్‌తో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు చర్చలు

చిత్తూరు అర్బన్: పూతలపట్టు నియోజకవర్గంలో పలు సమస్యలతో పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న అర్జీల విషయమై జిల్లా కలెక్టర్‌తో అనుమతులకు సంబంధించి కలవడం జరిగిందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. గురువారం సాయంత్రం పూతలపట్టు ఎమ్మెల్యే కలెక్టరేట్లోని కలెక్టర్ ఎం.హారినారాయణన్ ను ఛాంబర్ లో కలిశారు. సందర్భంగా నియోజకవర్గంలో అభివద్ధి పనులతో పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు సంబంధించి అనుమతులను కోరినట్లు తెలిపారు. ఇళ్ళ పట్టాలకు సంబంధించి స్థలం కావాలని స్థల సేకరణ చేసి అప్పగించినట్లయితే వెంటనే పనులు చేపట్టడం జరుగుతుందని అందుకోసం భూ సేకరణ కార్యక్రమాలు ఏకవంతంగా చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను కలిసినట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ట్రైనీ మేఘ స్వరూప్ పాల్గొన్నారు.

రక్తహీన బాధితులపై పర్యవేక్షణ : కలెక్టర్

చిత్తూరు అర్బన్: జిల్లాలో గర్భిణులు, 10-19వయస్సు మధ్యగల బాలికలు, బరువు తక్కువ గల పిల్లలలో రక్తహీనతను గుర్తించాలని కలెక్టర్ యం. హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో వైద్య ఆరోగ్య, ఐ సి డి ఎస్, విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అనిమీయా నివారణకు తీసు కోవాల్సిన చర్యలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివద్ధి కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గర్భిణులు, 10-19 వయస్సు మధ్యగల బాలికలు, బరువు తక్కువ గల పిల్లల లో రక్తహీనత ను గుర్తించి సచివాలయాల వారీగా వీరిని మానిటరింగ్ చేయా లని, వీరిని మానిటరింగ్ చేసేందుకు ఎ ఎన్ ఎం, ఆశా వర్కర్ లతో పాటు వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీరితో పాటు అంగన్ వాడి కార్యకర్తలు, సూపర్ వైజర్స్ ఉన్నారన్నారు. వీరందరూ సమ న్వయం తో కలసి పనిచేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీ హరి ని, ఐ సి డి ఎస్ పీడీ నాగ శైలజ కు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో 4,454 మంది ప్రత్యేక ప్రతిభా వంతులైన పిల్లల ఎన్రోల్మెంట్, సదరన్ సర్టిఫికెట్ ఉన్నది, లేనిది పరిశీలించాలని, పింఛను మంజూరు, భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల పై ప్రత్యేక దష్టి సారిం చాలని సమగ్ర శిక్ష ఎ పి సి వెంకట రమణా రెడ్డి ని ఆదేశించారు. జిల్లా లో 16,897 గర్భిణులు ఉండగా ఇప్పటి వరకు 9,081 మందికి పరీక్షలు నిర్వహించగా. ఇందు లో 4,898 మందికి రక్త హీనత లేదని, 4015 మంది కి 10 గ్రాముల నుండి 10.9 గ్రాముల వరకు రక్త హీనత కలదని.166 మందికి 7 గ్రాముల నుండి 9.9 గ్రాములు వరకు రక్త హీనత కలదని, 11,359 మందికి పరీక్షలు చేయాల్సి ఉన్నదని డి ఎంఅండ్‌హెచ్ ఓ వివరించారు..ఈ సమావేశంలో డి ఈ ఓ విజయేంద్ర రావ్, డి పి ఎం ఓ డా.శ్రీనివాస్ రావ్, డి ఐ ఓ అండ్ డి టి బి సి ఓ డా.రవి రాజు, డి ఎస్ ఓ డా.సుద ర్శన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా. హరినాధ్ రెడ్డి పాల్గొన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళల ఆర్థికాభివద్ధి కోసం చేస్తున్న పలు పథకాల అమలులో జిల్లాను ముందంజలో నిలపాలని కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం రాత్రి జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో కలెక్టర్ డి అర్ డి ఎ ద్వారా అమలు అవుతున్న పథకాల అమలు తీరు పై డి అర్ డి. ఎ పిడి తులసి, డిపిఎం, ఎ.పి ఎం లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై దష్టి సారించాలని, తద్వారా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.. వై ఎస్ ఆర్ చేయూత, జగనన్న తోడు, జగనన్న పాలవెల్లువ, స్కిల్ డేవలప్మెంట్ సెంటర్స్ నిర్వహణ, వై ఎస్ ఆర్ ఆసరా, వై ఎస్ ఆర్ సున్నా వడ్డీ,ఉన్నతి, డెయిరీ, సొసైటీ ఫార్ ఎంప్లా యిమెంట్ జనరేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

నాడునేడు పనుల్లో నంబర్ 1

పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

ప్రజాశక్తి - చిత్తూరఅర్బన్

మనబడి నాడు-నేడు రెండో విడత పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని పాఠశాలల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని సమగ్ర శిక్షా కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో రెండవ దశ మనబడి "నాడు-నేడు" పనుల పురోగతి పై పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తో కలిసి విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అన్ని రకాల నిర్మాణ పనుల నిర్వహణలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో వుందని, ప్రభుత్వ పాఠశాలలను ప్రస్తుతం ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత మనబడి నాడు-నేడు పనులు చేపడుతున్నామని, నాణ్యతతో నిర్దేశించి చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడూ ఖర్చులు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఇంజినీరింగ్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయేందర్ రావు, ఏపీసి సర్వ శిక్ష అభియాన్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

టిబి ముక్త భారత్‌కు రూ.లక్ష విరాళం

చిత్తూరు అర్బన్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి టీబి ముక్త భారత అభియాన్ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం వారు లక్ష రూపాయలను జిల్లా కలెక్టర్‌కు అందించారు. జిల్లాలోని రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు అమరనాథ్, సెక్రటరీ హుస్సేన్, పార్థసారథి, హేమాద్రి రాజు, శివకుమార్, శోభ, రేఖ లు ఉద్యోగుల తరపున జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ కు తమ వంతు సహాయంగా లక్ష రూపాయలను నిశ్చయ పోషణ యోజన కార్యక్రమం ద్వారా న్యూట్రీషియన్ సపోర్ట్ కు అందచేశారు. ఈ సహాయం ద్వారా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి పోషక విలువలు ఉన్న ఆహారం అందించేందుకు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కు వారు తెలిపారు. అదేవిధంగా ఇటీవల గుంటూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలలో పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

ప్రభుత్వ సేవలను మరింత చేరువచేయండి



ప్రజాశక్తి - కార్వేటినగరం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సేవలను కొన్ని సచివాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఎంపీపీ లత బాలాజీ అన్నారు. గురువారం వెలగల కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ శంకర్ మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కొత్త నైపుణ్యాలు, అలాగే సామర్థ్యాలను పెంపొందించే విధంగా సేవలు ఉపయోగాలన్నారు. ఎంపీడీవో మోహన్ మురళి, సింగిల్ విండో డైరెక్టర్ లోకనాథ్ రెడ్డి, ధనరాజ్, డిజిటల్ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో వరి సాగు చేయాలి

డిఏటిటి శాస్త్రవేత్త ప్రసన్నలక్ష్మి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : సేంద్రియ పద్ధతిలో వరి సాగు చేయాలని డిఏటిటి శాస్త్రవేత్త ప్రసన్నలక్ష్మి అన్నారు. గురువారం రబీ 2022-23 సీజనులో వరి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల పై రైతులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల కార్యాలయంలో వ్యవసాయ అధికారి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగులో నూతన వంగడాలు విత్తుకోవాలని సేంద్రియ పద్ధతులో సాగు చేసి అధిక దిగుబడి సాధించాలన్నారు. డిఆర్‌సి కో-ఆర్డినేటర్ గోపాల్, డిఏటిటి సెంటర్ కోఆర్డినేటర్ నాగవాణి, జిల్లా వ్యవసాయ అధికారులు నాగపద్మిని, వాసుదేవరెడ్డి ఉమా, ఏవో లక్ష్మీప్రసన్న, హరి, సంగీత , విస్తరణాధికారి శారద, రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు రైతులు ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల వేలం ద్వారా

రూ.లక్షా 44 వేల ఆదాయం

ప్రజాశక్తి- కార్వేటినగరం: ద్విచక్రవాహనాల వేలం పాట ద్వారా రూ.లక్ష 44 వేలు ఆదాయం వచ్చినట్లు ఎస్ఐ దస్తగిరి తెలిపారు. గురు వారం పోలీస్ కార్యాలయం ఆవరణంలో అక్రమంగా సారా తరలిస్తూ పోలీసుల దాడుల్లో పట్టుబడిన 7 ద్విచక్రవాహనాలను ఎఈఎస్ జి.చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో వేలం వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అక్రమార్జనలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమంగా సారా తరలిస్తున్న వారిపై దాడులు నిర్వహించి నిందితుల అక్రమ రవాణకు వినియోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాటిని వేలం వేయడంతో ప్రభుత్వ ఖజానాకు లక్ష 11 వేలు ఆదాయం వచ్చిందన్నారు. అక్రమ వ్యాపారాలకు ప్రజలు యువత దూరంగా ఉండాలని, లేని పక్షంలో అక్రమ కేసులు బనాయించడం జరుగు తుందని, వాటివల్ల జీవితం వృధా అవుతుందని, అక్రమ వ్యాపారాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలి

ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రమేష్ బాబు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మురళి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మనం తినే ఆహారం మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యవంతులుగా ఉండొచ్చన్నారు. అధ్యాపకులు నాగలక్ష్మి, విజయబాబు, పద్మావతి, పలువరు కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి

ప్రజాశక్తి- రామకుప్పం : మండలంలో నిర్వహిస్తున్న నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, యువత అధ్యక్షుడు విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ పంచాయతీ టీడీపీ నేతలు చేపట్టిన ఓటర్ నమోదు ఫారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయ కుమార్ రెడ్డి, రామలింగా రెడ్డి, రామకృష్ణప్ప, వెంకటాచలం, రాము నాయక్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డిం చాలని మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పద్మసరస్సు ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మెనూలో ఏమాత్రం తేడా వచ్చినా సహించబోనని, పిల్లలకు ప్రతి రోజు విందుబోజనం అందించాలని ఆదేశించారు. అలాగే ఎంఈవో విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వారి వెంట సీఆర్పీ గణేష్, ఉపాధ్యాయులు పలువురు ఉన్నారు.

సమస్యలపై పోరాటాలకు సిద్ధంకండి


ప్రజాశక్తి -యాదమరి: నేడు వైద్య ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వీటిపై రాష్ట్ర నాయకత్వం వహించి పోరాటానికి సిద్ధం కావాలని ఆ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ కోరారు. గురువారం విజయవాడలో ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆస్కార ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశానికి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పదోన్నతులు కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఫేస్ అటెండెన్స్ నుండి మినహాయింపు సకాలంలో పదోన్నతులు తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం స్పందించాలని ఆయన కోరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆస్కారావు ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తాలుకాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు సమస్యలపై పోరాటానికి సన్నద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.

అన్న క్యాంటిన్‌లో దాతల సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరులో గత 49 రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో దాతల సహకారంతో అన్నదానం కొనసాగుతోంది. గురువారం మండల పరిధిలోని కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్ నాయుడు కుమారుడు చందన్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి రెండు వందల మంది పేదలకు అన్నదానం చేశారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు ఆహారం అందించడం సంతోషకరమని కుటుంబ సభ్యులు అన్నారు. టిడిపి నేతలు వెంకటేష్ ,అశోక్ నాయుడు, సుధాకర్ నాయుడు, రవి నాయుడు, నటరాజ్ మొదలి, బుజ్జి, జాన్, పాల్గొన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్ సేవలు అభినందనీయం

జెడ్పీటీసీ చల్లంపాళ్యం సుకుమార్



ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు సచివాలయం పరిధిలోని పాడి రైతులకు సేవలు చేసి బదిలీపై వెళ్లిన వెటర్నరీ అసిస్టెంట్ కావేరి సేవలు అభినందనీయమని జెడ్పీటీసీ చల్లంపాళ్యం సుకుమార్ అన్నారు. గురువారం ఆమెను శాలవా కుప్పి, సన్మానించి సత్కరించారు. ఎంపిటిసి గుణశేఖర్, డిడివో సుబ్రమణ్యం, కార్యదర్శి నాగరాజు, విఆర్ఓ క్రిష్ణయ్య, ఉపా ధ్యాయులు దేశాయ్, సచివా లయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి సామాజికవర్గానికీ సంక్షేమ పథకాలు

డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ప్రజాశక్తి -ఎస్ఆర్‌పురం: ప్రతి సామాజికవర్గానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కానీ రాక్షస మనస్తత్వం కలిగిన కొంతమంది టిడిపి నాయకులు వారికి సంక్షేమ పథకాలు అందుతున్నా వారి తీరు మారలేదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం ఎస్ఆర్‌పురం మండలంలోని పద్మాపురం గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్ నాయుడు జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి డిసిసిబి జిల్లా డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, తహశీల్దార్ షబ్బీర్ భాష ఎంపీడీవో కృష్ణయ్య నాయకులు జనార్ధన్, కుప్పయ్య, కాలప్ప, బాలకృష్ణ, యాదవ్ రాజేంద్ర, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మణి, నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్ష పదవిపై వస్తున్న వార్తలు అవాస్తవం

చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులుగా డిప్యూటీ సీఎం నారాయణస్వామిని నియమించినట్లు, సోషల్ మీడియా, ఎల్లో మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని, చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులుగా భారత్ కొనసాగుతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఒక కార్యకర్త లాగా పని చేస్తానని, తనపై నమ్మకంతో ఉపముఖ్యమంత్రి చేసిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణ చేయడంలో ఎల్లో మీడియా దిట్ట అని మరొకసారి రుజువైందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధ్వజమెత్తారు.

ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

పాలసముద్రం: ఆర్టీసీ బస్సు సర్వీసుల్లోనే ప్రయాణికులకు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి కే నారాయణస్వామి తెలిపారు. గురువారం వనదుర్గాపురంలో నూతన బస్ సర్వీస్‌ను సర్పంచ్ నరసింహారాజు, ఎంపీపీ ఎస్ శ్యామల, జెడ్పిటిసి సభ్యులు అన్‌బాలగన్ , వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బెంగళూరు నుంచి వదురుగాపురం, చిత్తూరు నుంచి వందూరుకాపురం వరకు నూతన బస్ సర్వీసుని డిప్యూటీ సీఎం జెండా ఊపి ప్రారంభించారు. మండల కన్వీనర్ తులసి యాదవ్, వైయస్సార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు, తాసిల్దార్ బాబు, ఎంపీ డు విద్యావతి, జిల్లా రవాణా శాఖ అధికారి టి జితేంద్ర ప్రసాద్ రెడ్డి, టు డిపో మేనేజర్ రూపశ్రీ, అడిషనల్ మేనేజర్ అల్తాఫ్, సర్పంచులు గాలి మహేష్ బాబు, అయ్యప్ప, రోసి, రైతు భరోసా చైర్మన్ పోలయ్య, మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, సుందర రాజు, కేశవరెడ్డి, వరదరాజు, సుబ్రమణ్య రెడ్డి, నాయకులు ప్రజాతిపదినిధులు పాల్గొన్నారు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మార్చండి

వెదురుకుప్పం: మండల కేంద్రంలో గల సొసైటీ ఆవరణంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే స్తలానికి మార్చాలని సొసైటీ మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి గురువారం స్థానిక నాయకులు డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ ఎస్‌సీ క్రిష్ణా రెడ్డి, డిఇ రెడ్డిప్ప, ఎఇ రామాంజనేయులు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించండి

గ్రామాల్లో డ్రైనేజీ , సిమెంట్ రోడ్లు నిర్మించాలని వినతి



గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ప్రజాశక్తి -యాదమరి: ప్రజా సమస్యలపై ప్రతి ఒక్క అధికారి స్పందించాలని వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జంగాలపల్లి సచివాలయం పరిధిలో పర్యటించారు. జంగాలపల్లి, మాధవరం, మాధవరం హరిజనవాడ గ్రామాల్లో పర్యటించారు. అధిక శాతం, ప్రజలు ప్రజాప్రతినిధులు, గ్రామాల్లో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు వేయించాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే వెంటనే ఇంజనీరింగ్ అధికారులు వాటికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ధనంజయ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి రవీంద్ర, మాజీసర్పంచుల సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జెడ్పిటిసి కోనాపల్లి మనోహర్, సర్పంచులు రమేశ్, జెకె రవి, తహశీల్దార్ చిట్టిబాబు, మండల అభివృద్ధి అధికారి శివరాజ్, ఎస్ఐ సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, హౌసింగ్ ఎఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ గురప్ప, డబ్ల్యూ ఎస్ నవీన్, పంచాయతీరాజ్ ఎఈ జయచంద్ర రెడ్డి ,ఏఈలు, అన్ని శాఖలమండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, యంపిటీసీలు ,వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ధ్యేయం

దీపక్ కుమార్ తాళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న స్మార్ట్ టీవీ ఎండి దీపక్ కుమార్ తాళ్ల

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్మార్ట్ డివి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ కుమార్ తాళ్ల అన్నారు. గురువారం అగర మంగళం అంకాలమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ తరఫున శ్రీరంగరాజపురం మండలం కొటార్లపల్లె వద్ద నిర్మిస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగాలు ఎంపిక కోసం డిసెంబర్ 24న నిర్వహించనున్న రాత పరీక్షకు అర్హులైన నిరుద్యోగులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాత పరీక్షలు ఎంపికైన వారు 2023 జూలై నెలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయన్నారు. మొదటి దశగా 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తదుపరి ఐదువేల మంది వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంస్థలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు విజయానంద రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిధున్ రెడ్డిల సహకారంతో ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసి సహకరిస్తున్నారన్నారు. దీంతో పాటు రానున్న రోజులలో సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించడానికి పాఠశాలను సైతం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు గుణశేఖర్ రెడ్డి, దామోదరం, శ్రీధర్, ఢిల్లీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



ప్రజాశక్తి -పలమనేరు: బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈఓ లీలారాణి తెలిపారు. గురువారం మండలంలో బడిబయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మదనపల్లి రోడ్డు గుండుబావి ఏరియాలోని దుర్గాప్రసాద్, రాజశేఖర్ అను ఇద్దరు అబ్బాయిలను గుర్తించి వారి తల్లి తండ్రులతో మాట్లాడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక వంటి పథకాల గురించి వివరించారు. చదువు విలువ తెలయజేసి వారిని ఒప్పించి ఆ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ బాలుర పాఠశాలలో 9వ తరగతి లో చేర్పించినట్లు ఎంఈఓ తెలిపారు. సిఆర్‌పిలు హరిబాబు, రంజిత్ కుమార్, అనిల్ కుమార్, రెడ్డమ్మ, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, గుండుబావి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: బడికి క్రమం తప్పక హాజరు కావాలని ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తుంబకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతులలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ముత్తుకూరు గ్రామానికి చెందిన యుగేష్, నవీన్, 9వ తరగతి చదువుతున్న కోటూరు గ్రామానికి చెందిన యుగేష్ పాఠశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని విద్యార్థుల స్వగ్రామాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలకు హాజరవ్వాలని బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వం అందించే అమ్మబడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక గురించి వివరించారు. సిఆర్పి కృష్ణమూర్తి సచివాలయ సిబ్బంది పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మండలాభివృద్ధికి కృషి చేద్దాం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో కల్పించాల్సిన మౌలిక వసతులు, సమస్యలపై ప్రజా ప్రతినిధులు చర్చించి మండలాభివృద్ధికి కృషి చేద్దామని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎన్.రెడ్డెప్ప అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు- నేడు గృహ నిర్మాణాల అభివృద్ధిపై సంబంధిత మండల స్థాయి అధికారులు తెలిపారు. మండలంలో కొన్నిచోట్ల గృహ



నిర్మాణాలు లబ్ధిదారులు నిర్మించుకున్న సకాలంలో బిల్లులు పడలేదని, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే బిల్లులు పడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెడ్పిటిసి సుష్మ కీర్తి, బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్, ఎంపీడీవో భాస్కర్, తహశీల్దార్ హనుమంతు , ఎంఈవో హేమలత, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల సభా..లేక వైసీపీ సమావేశమా...

మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులతో పాటు వైసీపీ నాయకులు హాజరు కావడం పట్ల వీరప్పల్లి ఎంపీటీసీ సభ్యులు సుబ్రహ్మణ్యం, లింగాపురం, శివాడి, వీరప్పల్లి సర్పంచులు రుద్ర మూర్తి సమావేశంలో కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. గత మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులకు మాత్రమే సమావేశానికి రావాలని ఎంపీడీవో ఆదేశించినా గురువారం జరిగిన సమావేశానికి వైకాపా నాయకులను ఆహ్వానించడం పట్ల స్థానిక టిడిపి ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశమా లేక వైసీపీ కార్యక్రమమా అని ఎంపీడీవో పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

కారు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి -శాంతిపురం: మండల పరిధిలోని గుండి శెట్టిపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వడ్డమడి గ్రామానికి చెందిన సుధాకర్ వారితో పాటు ఇద్దరు వీకోట వైపు నుంచి తన తమ గ్రామానికి వెళుతుండగా గుండు శెట్టిపల్లి వద్ద ఓ గుర్తు తెలియని కారు వీరిని బలంగా ఢీకొంది. జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో శాంతిపురం మండలానికి చెందిన అనికేర జోగిండ్ల గ్రామ నివాసి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్టు తెలిసింది. కాగా ఈ ఘటనలో గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం వివరాలు తెలియాల్సి ఉంది. వీరిని 108 ద్వారా పిఎస్ మెడికల్ కాలేజీకి తరలించారు.

దళిత సమరభేరికి తరలివెళ్లిన టిడిపి నేతలు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: తిరుపతిలో తలపెట్టిన దళిత సమరభేరి ర్యాలీకి వెదురుకుప్పం మండల దళిత నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బిఎం.రవి, కార్యదర్శులు సుధాకర్, చెంగలరాయులు, మండల దళిత నాయకులు పాల్గొన్నారు

గిడుగు రుద్రరాజు నియామకంపై హర్షం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజు నియామకం పట్ల పీసీసీ మెంబర్ పోటుగారి భాస్కర్ గురువారం హర్షం వ్యక్తం చేసారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, 2024లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా రుద్రరాజు నాయకత్వంలో తామంతా సైనికుల వలె పనిచేస్తామని చెప్పారు..